# తొలి సంజ వేళలో..తొలి పొద్దు పొడుపులో..

**చిత్రం: సీతారాములు (1980)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: దాసరి నారాయణరావు**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

తొలి సంజ వేళలో.. తొలి పొద్దు పొడుపులో..

తెలవారె తూరుపులొ వినిపించే రాగం భూపాలం..

ఎగిరొచ్చే కెరటం సింధూరం..

తొలి సంజ వేళలో.. తొలి పొద్దు పొడుపులో..

తెలవారె తూరుపులొ వినిపించే రాగం భూపాలం..

ఎగిరొచ్చే కెరటం సింధూరం..

**చరణం 1:**

జీవితమే రంగుల వలయం.. దానికి ఆరంభం సూర్యుని ఉదయం.. ఆ ఆ ఆ

జీవితమే రంగుల వలయం.. దానికి ఆరంభం సూర్యుని ఉదయం..

గడిచే ప్రతి నిమిషం.. ఎదిగే ప్రతిబింబం..

గడిచే ప్రతి నిమిషం.. ఎదిగే ప్రతిబింబం..

వెదికే ప్రతి ఉదయం.. దొరికే ఒక హృదయం..

ఆ హృదయం సంధ్యారాగం.. మేలుకొలిపే అనురాగం..

తొలి సంజ వేళలో..

## చరణం 2:

సాగరమే పొంగుల నిలయం.. దానికి ఆలయం సంధ్యా సమయం..

సాగరమే పొంగుల నిలయం.. దానికి ఆలయం సంధ్యా సమయం..

వచ్చే ప్రతి కెరటం.. చేరదు అది తీరం..

వచ్చే ప్రతి కెరటం.. చేరదు అది తీరం..

లేచే ప్రతి కెరటం.. అది అంటదు ఆకాశం..

ఆ ఆకాశంలో ఒక మేఘం.. మేలుకొలిపే అనురాగం..

తొలి సంజ వేళలో.. తొలి పొద్దు పొడుపులో..

తెలవారె తూరుపులో వినిపించే రాగం భూపాలం..

ఎగిరొచ్చే కెరటం సింధూరం..